# తొలి వెలుగు

సోమవారం,
04 అక్టోబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్

తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## సముద్రంలో.. మత్తులో



ముంబై, తొలివెలుగు: బాలీవుడ్‌స్టార్ షారుఖ్‌ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌కు డ్రగ్స్ కేసులో ఉచ్చు బిగుస్తోంది. ఎన్‌సీబీ అతడ్ని కస్టడీలోకి తీసుకుంది. ఆర్యన్‌ను ఒకరోజు కస్టడీకి

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/




# ఇదేం రాక్షసత్వం!

## రజాకార్లను మించిన తండ్రీకొడుకులు



- ప్రశ్నిస్తే దాడులు.. నిర్బంధాలు
- టీఆర్ఎస్ ను బొందపెట్టే రోజులు దగ్గర్లోనే..
- పాలమూరు నుంచే మలిదశ పోరు
- కేసీఆర్ కు రేవంత్ వార్నింగ్

**హైదరాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 03(తొలి వెలుగు):**

కాంగ్రెస్ జంగ్ సైరన్ సభకు అనుమతి నిరాకరణ.. ఎక్కడికక్కడే హౌస్ అరెస్టులు.. లాఠీఛార్జ్ లపై కాంగ్రెస్ నేతలు రగిలిపోతున్నారు. అమరవీరులను స్మరించుకునే హక్కు కూడా లేదా అంటూ రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో సీఎంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న కాంగ్రెస్ నేతలను ఆయన పరామర్శించారు. అమర వీరుడు శ్రీకాంతాచారి విగ్రహం దగ్గర పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఓయూ విద్యార్థి కళ్యాణ్‌ను కలిశారు. వారి ఆరోగ్యంపై ఆరా తీశారు.



**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

# ఓడిపోతే రాజీనామా





- కాచుకో కేసీఆర్ అంటూ..
- హుజూరాబాద్ పై బండి ఛాలెంజ్
- బరి గీసి కొట్లాడుతాం
- టీఆర్ఎస్‌ను ఓడిస్తాం
- ట్రిపుల్ ఆర్ సినిమా చూపిస్తాం

హుజూరాబాద్, తొలివెలుగు: హుజూరాబాద్‌లో బీజేపీ ఎన్నికల శంఖారావం మోగించింది. మధువని గార్డెన్స్‌లో కార్యకర్తలతో సమావేశం అయ్యారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. ఈ సందర్భంగా టీఆర్ఎస్ గెలుపు ఖాయమంటూ ప్రగల్భాలు పలుకున్న ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు బండి. హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ ఓడిపోతే సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా.. దమ్ముంటే సమాధానం ఇవ్వాలన్నారు. సైలెంట్ ఓటింగ్ జరగబోతోందని, బీజేపీ గెలుపును అడ్డుకోవడం ఎవరి తరం కాదని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో ఇప్పటికే బీజేపీ తరపున డబుల్ ఆర్(రాజాసింగ్, రఘునందన్)లు ఉన్నారని.. త్వరలో మరో ఆర్(రాజేందర్) అడుగు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# భర్త కూడా కేసీఆరే అట!

- సారేమో కుక్కలంటాడు
- మీరేమో ఏకంగా ఇంతమాట..!



**జనగాం,తొలివెలుగు:** మాజీ డిప్యూటీ సీఎం,స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మళ్లీ నోరు జారారు. గతంలో అనేకసార్లు తప్పులు మాట్లాడి నాలిక్కరుచుకున్న ఆయన.. ఈసారి ఆ డోసును మరింత పెంచారు. లింగాలఘణపురం మండల కేంద్రంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి హాజరైన రాజయ్య.. బాలింతల పాలిట కేసీఆర్ భర్తగా మారిపోయాడంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఈ పగ ఈనాటిది కాదు

**హుజూరాబాద్, తొలివెలుగు:**





రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరంటారు. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్, గెల్లు ఫ్యామిలీల మధ్య సంబంధం సరిగ్గా అలాగే కొనసాగుతూ వస్తోంది. ఈటల బీజేపీలోకి వెళ్లడం, గెల్లు శ్రీనివాస్ టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారుకాబట్టి వారి మధ్య శతృత్వం రెండో, మూడో నెలల కిందటి నాటిది అయి ఉంటుందనుకుంటే పొరపాటే. వీరి కటుంబాల మధ్య రాజకీయ వైరం ఏకంగా పదిహేడేళ్లది. ఈటల రాజేందర్‌కు పోటీగా ఒక్క గెల్లు శ్రీనివాస్ మాత్రమే పోటీ చేయలేదు. గతంలో ఆయన తండ్రి గెల్లు మల్లయ్య కూడా ఎమ్మెల్యే ఎన్నికల్లో ఈటలతో తలపడ్డారు. అయితే తాజాగా ఈ విషయం హుజూరాబాద్ రాజకీయ వర్గాల్లో చర్చకు వచ్చింది. 2004లో తొలిసారి ఈటల టీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలోకి దిగగా.. గెల్లు శ్రీనివాస్ తండ్రి మల్లయ్య ఇండిపెండెంట్ క్యాండిడేట్‌గా పోటీచేశారు. 2004లో నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు. దీంతో అప్పట్లో హుజూరాబాద్.. కమలాపూర్ నియోజకవర్గంలో భాగంగా ఉండేది. ఆ సమయంలో గెల్లు మల్లయ్య యాదవ సంఘం ప్రతినిధిగా ఉండేవారు. ఈ క్రమంలోనే ఈటలపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే కాలక్రమంలో ఆయన టీఆర్ఎస్ గూటికి చేరారు. ఆపై ఈటలతో సన్నిహితంగా మెలుగుతూ వచ్చారు. మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా ఈటల బీజేపీలోకి వెళ్లడంతో..

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

# కేసీఆర్ ఇప్పటికైనా!



హైదరాబాద్, తొలివెలుగు: దళితుడ్ని సీఎం చేస్తానని కేసీఆర్ మాట తప్పారంటూ మండిపడ్డారు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్కం ఠాగూర్. దళిత కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. కేసీఆర్ మనువాద సిద్ధాంతాన్ని పాటిస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దళితులకు డిప్యూటీ సీఎం ఇచ్చి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. దళితుడు ప్రతిపక్ష నేతగా ఉండడం ఓర్వలేని కేసీఆర్.. తమ పార్టీ ఎమ్మెల్యేలను కోనుగోలు చేశారని విమర్శించారు. కేవలం ఓట్ల కోసమే ఎస్సీ, ఎస్టీ,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మల్లన్నకు మరో షాక్



హుజూరాబాద్, తొలివెలుగు: క్యూ న్యూస్ నిర్వాహకుడు తీన్మార్ మల్లన్నకు మరో షాక్ తగిలింది. ఆయన ముఖ్య అనుచరుడు, రిటైర్డ్ సీఐ దాసరి భూమయ్య టీఆర్ఎస్ గూటికి చేరారు. హుజూ రాబాద్‌లో మంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ కండువా కప్పు కున్నారు. ఆయనతో పాటు తీన్మార్ మల్లన్న టీంలో పనిచేసే మరికొందరు కూడా టీఆర్ఎస్‌లో చేరారు. బెదిరింపుల కేసులో ప్రస్తుతం జైలులో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దీదీ గెలిచింది



**కోల్ కతా, తొలివెలుగు:** భవానీపూర్ ఉప ఎన్నికలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ గెలుపొందారు. ప్రత్యర్థిప్రియాంక టిబ్రేవాల్‌పై ఘన విజయాన్ని నమోదు చేశారు. తొలి రౌండ్ నుంచి ఆధిక్యం ప్రదర్శిస్తూ.. 58,389వేలకు పైగా మెజారిటీ సాధించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పంతానికి పోయి నందిగ్రామ్ నుంచి పోటీకి దిగి ఓడిపోయారు మమతా బెనర్జీ. అయినా సీఎం సీటులో కూర్చున్నారు. దీంతో ఆమె

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

# వీడు సామాన్యుడు కాదు

- వడ్డీల పేరుతో నిండా ముంచిన ఘనుడు
- అప్పుల చిట్టా రూ.50 కోట్లపైనే..!
- హైకోర్టులో ఐపీ దాఖలుకు ప్రయత్నాలు
- బాధితుల్లో లీడర్లు, పోలీస్ ఉన్నతాధికారులు
- అత్యాశకు పోయి అసలుకే ఎసరు



**జగిత్యాల, తొలివెలుగు:**



అధిక వడ్డీ ఆశచూపి జగిత్యాల వాసుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి పత్తా లేకుండా పోయిన రేగొండ నరేష్ కృష్ణ లీలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కూలీల నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు వందలాది మంది ఈ కంత్రీగాడి వలలో చిక్కి మోసపోయినట్టు జిల్లా ప్రజలు ముచ్చటించు కుంటున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన సామాన్యులు, మహిళలు, రైతులు, వివిధశాఖల అధికారులు, డాక్టర్లు, ప్రముఖ ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు, ఎస్సైలు, సీఐలతో పాటు పోలీస్ ఉన్నతాధికారి, ఎమ్మెల్యే, పలువురు ప్రజాప్రతినిధులకు కూడా ఈ జగత్ ఖిలాడీ టోపీ పెట్టినట్టుగా తెలిసింది. అప్పుగా డబ్బులు ఇచ్చిన వారికి నెల నెలా క్రమం తప్పకుండా, అధిక వడ్డీలు ఇస్తూ.. అసలు రూపంలో అనుకున్నంత డబ్బు సంపాదించాకే నిందితుడు పరారైనట్లుగా భావిస్తున్నారు. ప్రతీ

**పూర్తి కథనం..**
https://tolivelugu.com/

# చిన్నదొరా దిగిపో ఇగ..

- సిరిసిల్ల దళితుల డిమాండ్



సిరిసిల్ల, తొలివెలుగు: దళిత బంధు పథకం ఎందుకు వచ్చిందో.. ఏ పరిస్థితుల్లో తీసుకొచ్చారో అందరికీ తెలుసు. ఇది ఎప్పటి నుంచో ఉన్నఆలోచనే అని టీఆర్ఎస్ వర్గాలు ఎన్నిచెప్పినా... దీన్ని హుజూరాబాద్ ఎన్నికల స్టంట్‌గానే చూస్తున్నారు ప్రజలు. పైగా పైలట్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మళ్లీ పెరుగుతోందా..!

ఢిల్లీ, తొలివెలుగు: ఇండియాలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య మళ్ళీ పెరిగింది. తాజాగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 22,842 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.అలాగే గడిచిన 24 గంటల్లో 25,930 మంది కరోనా నుంచి కోలుకున్నారు.ఇక తాజా గణాంకాల ప్రకారం మొత్తం కరోనా నుంచి కోలుకున్న వారి సంఖ్య 3,30,94,529కి చేరింది.గడిచిన 24గంటల్లో కరోనాతో 244 మంది మృతి చెందారు.దీంతో మొత్తం మృతుల సంఖ్య 4,48,817కి చేరింది.ప్రస్తుతం ఆసుపత్రులు,హెూం క్వారంటైన్ల లో 2,70,557 మంది చికిత్స తీసుకుంటున్నారు.కేరళలో నిన్న ఒక్కరోజులోనే 13,217 మందికి కరోనా సోకింది.ఇక హూదేశంలో ఇప్పటివరకు 90,51,75,348 కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశారు.

## సంస్థ ఒత్తిడితో..ఆత్మహత్య

మెదక్,తొలివెలుగు: మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో పత్రికా విలేకరి ఆత్మహత్య చేసుకున్నాడు.ఆర్థిక ఇబ్బందులతో పాటు తను పనిచేస్తున్న సంస్థ పెడుతున్న మానసిక ఒత్తిడిని తట్టుకోలేక చెరువులో దూకి ప్రవీణ్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నాడు.పెడింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలంటూ,స్టాఫ్ రిపోర్టర్ తమ సంస్థ వాట్సప్ గ్రూప్ లో ఒత్తిడి తీసుకురావటంతోనే ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయాన్ని స్వయంగా ప్రవీణ్ సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు.తన భార్య పనిచేస్తున్న ప్రవేట్ సంస్థలో ఆమెను పర్మనెంట్ ఎంప్లాయిగా చేయాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి,మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డిని ఉత్తరంలో కోరాడు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నిర్వాసితులను నిండాముంచారు

మంగళగిరి,తొలివెలుగు: సాగునీటి రంగాన్ని ఏపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. ముఖ్య మంత్రికి మూడు నెలలకోసారి ఇరిగేషన్ గుర్తుకొస్తుందనీ,జులై 14న పోలవరం సహా ఇరిగేషన్ రంగంపై రివ్యూ చేశారనీ అన్నారు.మళ్లీ అక్టోబర్ 1రివ్యూ జరిగింది.కానీ వాటి వివరాలు ఏవీ బయటకు రాలేదు ఎందుకని ప్రశ్నించారు.పోలవరానికి రావాల్సిన నిధులపై ప్రధాని మోడీతో సీఎం ఎందుకు మాట్లాడరని ఉమ నిలదీశారు. పోలవరం నిర్వాసితులను జగన్ ప్రభుత్వం గోదావరిలో ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్వాసితుల త్యాగం వల్లే పోలవరం కల సాకారమవుతోంది.అలాంటి వారిని ప్రభుత్వం కష్టాల్లోకి నెట్టిందీ జగన్ ప్రభుత్వం అని అన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తేజ్ హెల్త్‌పై ఇదీ క్లారిటీ

హైదరాబాద్,తొలివెలుగు: మెగా హీరో సాయిధరమ్ తేజ్ రోడ్డు ప్రమాదానికి గురై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే.అయితే తేజ్ ఆరోగ్యంపై వైద్యులు ,కుటుంబ సభ్యులు ఎప్పటికప్పుడు అప్డేట్స్ ఇస్తూ వస్తున్నారు.తాజాగా సోదరుడు వైష్ణవ్ తేజ్ సోదరుడి ఆరోగ్యంపై అప్డేట్ఇచ్చారు.అన్నయ్య కోలుకుంటున్నారని, ఫిజియో థెరపీలో ఉన్నాడని మరో వారంరోజుల్లో ఇంటికి వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఇక సెప్టెంబర్ 10న తేజ్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.అప్పటి నుంచి కూడా ఆసుపత్రిలోనే ఉన్నారు.ఇదిలాఉండగా తేజ్ నటించిన రిపబ్లిక్ మూవీ అక్టోబర్ 1న రిలీజ్ అయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## విజయసాయిని విచారిస్తే..!

మంగళగిరి,తొలివెలుగు: పోలీసులు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారిస్తే డ్రగ్స్ వ్యవహారం మొత్తం బయట కొస్తుందని టీడీపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నఅన్నారు.భూ ఆక్రమణలు, డ్రగ్స్, మద్యం,ఇసుక ఇలా అన్నింటిలో బిగ్ బాస్ కు సహకరించేంది ఆయనని ఆరోపించారు.ఈ విషయం గ్రామాల్లో అరుగుల మీద కూర్చునే ప్రతీ ఒక్కరికీ తెలుసన్నారు.రాష్ట్రంలోని డ్రగ్స్ దందాలో విజయసాయి ప్రమేయం ముమ్మాటికీ ఉంది.డ్రగ్స్‌తో సంబంధం లేకపోతే విజయసాయి తన పార్టీ నాయకులకు అందుబాటులో లేకుండా ఎక్కడున్నట్లు అని వెంకన్నప్రశ్నించారు.ఆయన అల్లుడికి రాష్ట్రానికి చెందిన పోర్టుల్లో వాటాలున్నది వాస్తవం కాదా?వారికి తెలియకుండానే పోర్టులద్వారాడ్రగ్స్‌సరఫరా జరుగుతోందా? అంటూ నిలదీశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సినిమా అందరిదీ:కొడాలి

హైదరాబాద్,తొలివెలుగు:ఇష్టం వచ్చినట్లు సినిమా టిక్కెట్ల ధరలు పెంచుకోవడాన్ని తాము సమర్థించమని ఏపీ మంత్రి కొడాలి నాని అన్నారు.అందరికీ మేలు జరిగేందుకే చూస్తామనీ,సినీ పరిశ్రమలో కొందరికే లాభాలుతెచ్చిపెట్టే ధోరణి కరెక్ట్ కాదన్నారు నాని. నలుగురు ప్రొడ్యూసర్లు,నలుగురు హీరోలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని స్పష్టం చేశారు. చిన్న మూవీలతో పాటు పెద్ద సినిమాలు కూడా ఆడాలనీ, పవన్ కళ్యాణ్ బెదిరిస్తే ఇక్కడ ఎవరూ భయపడేవారు లేరని నాని తేల్చిచెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రిపబ్లిక్ పై నారా ట్వీట్

అమరావతి,తొలివెలుగు: సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా దేవకట్ట దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం రిపబ్లిక్. సామాజిక అంశాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం పై పలువురు సినీ రాజకీయ ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. తాజాగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు.రిపబ్లిక్ సినిమాపై గ్రేట్ రివ్యూస్ వింటున్నాని, దర్శకుడు దేవకట్ట,సాయి ధరమ్ తేజ్ ల అద్భుతమైన వర్క్ ని వీలు చూసుకొని చూస్తానని అన్నారు.సాయి ధరమ్ తేజ్ త్వరగా తిరిగి కోలుకోవాలని కోరుకుంటు న్నాను అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# 'కారు' మబ్బుల్లో పతంగి







**హైదరాబాద్, తొలివెలుగు:**

టీఆర్ఎస్-ఎంఐఎం మధ్య దూరం పెరుగుతోందా?ఎన్నికల సమయంలో మాత్రమే బద్ధ శత్రువులుగా నటిస్తూ వస్తున్న పార్టీలు,ఇప్పుడు నిజంగానే ఎడమొహం పెడమొహంగా ఉంటున్నాయా?అంటే అవుననే అంటున్నారు విశ్లేషకులు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో టీఆర్ఎస్ పై ఎంఐఎం స్పష్టమైన అసంతృప్తి ప్రదర్శిస్తున్నతీరు కనిపిస్తోందని వారు చెబుతున్నారు.వక్ఫ్ భూములు, వివిధ ప్రభుత్వం పథకాల అమలుపై సర్కార్‌ను ఎంఐఎం నిలదీయడం చూస్తోంటే,వారి స్నేహ బంధం బీటలు వారడానికి పెద్దగా సమయం పట్టకపోవచ్చని అంచనా వేస్తున్నారు. ఎంఐఎం మొదటి నుంచి కూడా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నాదానితో సన్నిహితంగా మెలుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు చంద్రబాబు,వైఎస్‌లతో దగ్గరగా ఉంటూ వచ్చింది.చంద్రబాబు,వైఎస్ వంటి నేతలను ఓవైసీ సోదరులు ఆకాశానికెత్తేవారు.కిరణ్ కుమార్ రెడ్డి సీఎం అయ్యాక మాత్రం బ్రేకప్ అయింది.ఓవైసీ సోదరుల విద్వేషపూరిత ప్రసంగాల పట్ల కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కఠినంగా వ్యవహరించింది. నిర్మల్‌లో ఓ సభలో చేసిన ప్రసంగంపై అక్బరుద్దీన్‌ను జైలుకు సైతం పంపింది.అయితే ఆ తర్వాత

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- చిరకాల మిత్రులకు బ్రేకప్ !
- కారు ఢిల్లీ చక్కర్లు..నచ్చట్లేదా?
- అసెంబ్లీలో ఎంఐఎం ఘాటు ప్రశ్నలు
- బంధం బీటలు వారటం ఖాయమా?
- మేం నిన్ను నమ్ముకుంటే..
- నువ్వు ఢిల్లీని నమ్ముకుంటావా..!

## టీఆర్ఎస్‌లో ధిక్కారస్వరాలు



హైదరాబాద్,తొలివెలుగు:అధికార టీఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు బాగానే ఉన్నాయి.ఈమధ్య తరచూ ఎక్కడో ఓచోట ఏదో ఒక గొడవ బయట పడుతూనే ఉంది.తాజాగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముందే నిరసనకు దిగారు కందుకూరు జెడ్పీటీసీ జంగారెడ్డి.రంగారెడ్డి జిల్లా పరిషత్ ఆఫీస్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో జరిగిందీ ఘటన. జెడ్పీ చైర్ పర్సన్ అనితారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరగగా, మంత్రి సబిత హాజరయ్యారు.అయితే నిధుల కేటాయింపులో అనితారెడ్డి వివక్ష చూపిస్తున్నారంటూ అధికార పార్టీకి చెందిన జెడ్పీటీసీ జంగారెడ్డి నిరసన చేపట్టారు.యాచారం బీజేపీ ఎంపీపీ సుకన్యతో కలిసి అక్కడే నేలపై కూర్చున్నారు.అధికార పార్టీకి చెందిన నేతే హూనిరసన గళం వినిపించడంతో కాసేపు అక్కడ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## త్వరలో కలుద్దాం



హైదరాబాద్, తొలివెలుగు: నటుడు సాయి ధరమ్ తేజ్ రోడ్డు ప్రమాదానికి గురైన తర్వాత..తొలిసారి అభిమానులను ఉద్దేశించి ట్వీట్ చేశాడు.నాపై,నా చిత్రం రిపబ్లిక్ పై చూపిస్తున్న ఆప్యాయతకు కృతజ్ఞతలు.మీకు థాంక్స్ చెప్పడం కూడా చిన్న పదమే.త్వరలోనే కలుద్దాం అంటూ ట్వీట్ చేశాడు.థంబ్ చూపిస్తూ ట్విట్టర్ లో ఫోటోలు కూడా పోస్ట్ చేశారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బడాయి మాని..అదే బడికి!

**వరంగల్, తొలివెలుగు:**



కరోనా వైరస్ సామాన్యుల జీవితాలను ఎంతటి దెబ్బ కొట్టిందో చెప్పేఉదాహరణ ఇది.ఎంత కష్టమైనా సరే, పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకే పంపాలనుకున్న తల్లి దండ్రులను కూడా ఆ మహమ్మారి ఆర్థికంగా తీవ్రంగా కుంగదీసిందని వివరించే ఓ సాక్ష్యం. కరోనా సృష్టించిన సంక్షోభానికి మధ్య,దిగువ తరగతి కుటుంబాలుఇప్పటికీ తల్లడిల్లిపోతున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దుస్తుల్లా మార్చేస్తారా?

ముంబై, తొలివెలుగు:



సమంత,నాగ చైతన్య విడిపోవటం పట్ల నటి కంగనా రనౌత్ స్పందించారు. విడాకుల సంస్కృతి ఎలా పెరుగుతోంది అనే దానిపై వ్యాఖ్యానిస్తూ,మహిళలను దుస్తుల్లా మార్చే వ్యక్తుల పట్ల దయ చూపడం మానేయండి అని ప్రజలను కంగనా కోరారు.ఈ ఆకతాయిలు అభిమానుల నుండి ప్రశంసలు అందుకోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు కంగన.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆపే ప్రసక్తే లేదు..



హైదరాబాద్,తొలివెలుగు:

నాగచైతన్య సమంత లు మేము విడిపోతున్నామంటూ అధికారికంగా అనౌన్స్ చేసినప్పటినుంచి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు సోషల్ మీడియా వేదికగా సమాధానమిచ్చారు సమంత.సినీ ఇండస్ట్రీలో చెడ్డ వారే కాదు మంచి వారు కూడా ఉన్నారని,అన్ని చోట్ల క్యాస్టింగ్ కౌచ్ ఉందన్నారు.అవకాశం కోసం ఎదురు చూసే నల్ల గొర్రెలు చాలా చోట్ల ఉన్నాయని చెప్పుకొచ్చారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

# గాడ్జెట్ల దరువు.. నిద్ర కరవు

**ఢిల్లీ,తొలివెలుగు:**





ఎలక్ట్రానిక్ పరికరాలు చిన్నారులను నిద్రకు దూరం చేస్తున్నాయా? సోషల్ మీడియా వినియోగం పిల్లలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందా? అంటే అవుననే అంటున్నాయి అధ్యయనాలు. మరీ ముఖ్యంగా వాటి కారణంగా హూ6-15 ఏళ్ల వయస్సు పిల్లలు ఆలస్యంగా నిద్రపోవడమో లేక కలత నిద్రకు గురికావడమో జరుగుతోందని అవి వెల్లడిస్తున్నాయి. సౌత్ డెన్మార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకుల బృందం ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఇందుకు సంబంధించిన పలు ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. ఐదేళ్ల అంత కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల నిద్రకు,టీవీ లేదా ట్యాబెట్లను చూసేఅలవాటుతో సంబంధం ఉంటుందని ఆ బృందం తేల్చి చెప్పింది.వారి నిద్రవేళ ఆలస్యం కావడంతో పాటు నిద్ర నాణ్యత తక్కువగా ఉందని వెల్లడించింది. ఇక 6-15 సంవత్సరాల వయస్సు వారు సెల్‌ఫోన్లు, వీడియోగేమ్‌లు,వివిధ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల కారణంగా నిద్రపోవడంలో ఇబ్బంది పడుతున్నారని వివరించింది.13 నుంచి 15 ఏళ్ల టీనేజర్లు గల కౌమారదశలో ఉన్నవారు సోషల్ మీడియా

- నిద్రకు భంగం కలిగిస్తున్నగాడ్జెట్లు
- టీవీ,మొబైల్ అయితే చెప్పక్కర్లేదు
- పిల్లల మానసిక వికాసంపై ప్రభావం
- 49 అధ్యయనాలపై విశ్లేషణ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/